జాతరలో ఎడ్ల బండ్ల పోటీలు

ఎడ్లబండ్ల పోటీలను ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ తిరుపతి గౌడ్

గొల్లపల్లి, ఏప్రిల్ 11: మండలంలోని చిల్వాకోడూర్ శ్రీరామలింగేశ్వర స్వామి జాతరోత్సవాల్లో భాగంగా గురువారం ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ పోటీల్లో 19 బండ్లు పాల్గొనగా ప్రథమ విజేత బచ్చల శివకృష్ణ (జగదేవిపేట్) గెలుపొందగా దాత కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు నిషాంత్‌రెడ్డి 2.5 గ్రాముల బంగారు పథకం అందించారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ కొమురయ్య కమిటీ సభ్యులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

మారుతీనగర్, ఏప్రిల్ 11 : కోరుట్ల మండలంలోని నాగుపేట గ్రామానికి చెందిన సంగెం అరుణ కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతుండగా, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేశారు. నిరుపేద కుటుంబ కావడంతో గురువారం వాసవి గార్డెన్‌లో మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడి ఆధ్వర్యంలో విరాళాలను సేకరించి రూ.20 వేల నగదును బాధితురాలి కుమారుడికి అందజేశారు. ఆర్థిక చేయూతనిచ్చిన ఆర్యవైశ్య సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 11 : మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన మారంపెల్లి విశ్వతేజ (22) బుధవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం, విశ్వతేజ తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మనస్తాపానికి గురైన విశ్వతేజ బెడ్రూంలో ఫ్యానుకు ఉరి వేసుకున్నాడు. కాగా, విశ్వతేజకు నాలుగు నెలల క్రితం వివాహం జరిగింది. విశ్వతేజ తల్లి చిన్నలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రానికి శాశ్వత పరిష్కారం

కొడిమ్యాల, ఏప్రిల్ 11 : మండల కేంద్రంలోని పంప్ హౌస్ వద్ద వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలోని పంప్‌హౌస్ పక్కన ఉన్న స్థలాన్ని గురువారం పరిశీలించారు. స్థలం చదును పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులున్నారు.

జగిత్యాల : పట్టణంలోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భక్తి శ్రద్ధలతో ఈద్‌ఉల్‌ఫితర్

- ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ప్రజాప్రతినిధులు

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లాలో ఈద్-ఉల్-ఫితర్ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు ముస్లింలకు ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ప్రార్థనల అనంతరం మత పెద్దలు సందేశాన్ని వినిపించారు.

-గొల్లపల్లి/మెట్‌పల్లి/వెల్గటూర్/కోరుట్ల / కోరుట్ల రూరల్ /ధర్మపురి

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఈద్గా, ఖిలా, మసీదుల్లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈద్గా, ఖిలాలో ప్రార్థనలకు ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈద్గా వద్దకు వచ్చి శుభాకాంక్షలు చెప్పారు. జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి, ఇతర నాయకులు హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

కోరుట్ల అయ్యప్ప గుట్ట ఈద్గా వద్ద కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ, సత్యం ఉన్నారు.

మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేటలోని ఈద్గా వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ముస్లింలను ఆత్మీయ ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, ఉపాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ, ఒజ్జెల బుచ్చిరెడ్డి, కిషోర్, సంజీవ్, జియా ఉన్నారు.

గొల్లపల్లి మండలంలోని చిల్వకోడూర్ గ్రామంలోని ముస్లింలను పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు తినిపించి ఆలింగనం చేసుకున్నారు. ఇక్కడ ఎంపీటీసీ మహబూబ్, మాజీ సర్పంచ్ రవీందర్ తదితరులున్నారు.

వెల్గటూర్ మండలం శాఖాపూర్‌లో ఎంపీపీ కునమల్ల లక్ష్మి, వెల్గటూర్, ఎండపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాంచందర్‌గౌడ్, సింహాచలం జగన్, నాయకులు ఉన్నారు.

ధర్మపురి పట్టణంలోని ఈద్గా వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముస్లింలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కోరుట్ల : మైనార్టీలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

గొల్లపల్లి : చిల్వకోడూర్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

అ'పూర్వ' సమ్మేళనాలు

గొల్లపల్లి, ఏప్రిల్ 11: గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీరామ విద్యామందిర్‌లో 1999-2000 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని గురువారం పాఠశాలలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఆనాటి పాఠశాల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తోటి మిత్రుడు రామ్మోహన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి అతనికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఉపాధ్యాయులు రామకృష్ణారావు, శ్రీనివాస ఆచార్య, చందు, ప్రభాకర్, రవి, పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, సతీశ్, అనిల్, నవీన్, రాజేశ్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

2000-01 పూర్వ విద్యార్థులు

కథలాపూర్, ఏప్రిల్ 11 : కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌లో 2000-01 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థుల సమ్మేళనం గురువారం జరిగింది. 23 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య గడిపారు. అప్పట్లో పాఠాలు చెప్పిన గురువులను ఆహ్వానించి వారిని శాలువాలతో సన్మానించారు. సాయంత్రం వేళ సామూహికంగా భోజనాలు చేశారు.

కథలాపూర్ : సమావేశమైన పూర్వ విద్యార్థులు, గురువులు

యువతి వివాహానికి రూ.20 వేల సాయం

సాయం అందిస్తున్న సభ్యులు

జగిత్యాల, ఏప్రిల్ 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామానికి చెందిన ఎల్ల ప్రమీల వివాహం నిశ్చయమవగా, తల్లిదండ్రులు చనిపోవడంతో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఆపద్బంధు నిధి ఫౌండేషన్ నుంచి రూ.20వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రూప, యువజన అధ్యక్షుడు రవి వర్మ, ఉపాధ్యక్షుడు రాకేశ్, డీఎఫ్‌సీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, డీజిల్ ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, గల్ఫ్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కొండూరి శ్రీనివాస్, గంగరాజు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ మాటనిలబెట్టుకోదు'

మారుతీనగర్,ఏప్రిల్ 11 : కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడంలో మాట నిలబెట్టుకోదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. గురువారం మెట్‌పల్లి పట్టణంలోని బస్ డిపో చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో చాయ్ పే చర్చ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. ఇక్కడ బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

దుర్గవ్వ (ఫైల్)

కథలాపూర్, ఏప్రిల్ 11 : కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామానికి చెందిన పానుగంటి దుర్గవ్వ (111) శతాధిక వృద్ధురాలు అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. దుర్గవ్వ ఇటీవలే అస్వస్థతకు గురై మంచం పట్టగా, బుధవారం మృతి చెందినట్లు బంధువులు పేర్కొన్నారు. దుర్గవ్వకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతుళ్లున్నారు. మనుమలు, మనుమరాళ్లు సుమారు 25 మంది ఉంటారని కుటుంబ సభ్యులు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.

NT-311979_All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

ఊరూరా ఫూలే జయంతి

- జ్యోతిరావుపూలే చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, ప్రజాప్రతినిధులు

జగిత్యాల, ఏప్రిల్ 11 : జిల్లాలో జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూల మాల వేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఇక్కడ బీసీ సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈశ్వరయ్య, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రాంచందర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేశ్, యూత్ కో ఆర్డినేటర్ హృషికేశ్, తదితరులు ఉన్నారు.

జగిత్యాల, ఏప్రిల్ 11 : సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా సమావేశ మందిరంలో టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ, పదేళ్ల నుంచి బీసీ సంఘాలు ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ టీబీసీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్, సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి ప్రకాశ్ రావు, పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షుడు ఎండీ యాకూబ్, శ్రీశైలం, మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు జలజ, వివిధ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

మెట్‌పల్లి, ఏప్రిల్ 11 : జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలోని ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిబా పూలే చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే జయంతిని నిర్వహించారు. ఇక్కడ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి : పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

ధర్మపురి, ఏప్రిల్ 11 : ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రభుత్వవిప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు రాజేశ్, లక్ష్మణ్ ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 11: మండలంలోని బండలింగాపూర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే, సావిత్రీబాయిపూలే విగ్రహాలను ఆవిష్కరించారు. జగ్గసాగర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. కోరుట్ల నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా కార్యదర్శి నల్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, ఏప్రిల్11 : జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేశ్ అన్నారు. మహిళా డిగ్రీ కళాశాల బాలికల వసతి గృహంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమిరమణ, మహిళా సంఘం అధ్యక్షురాలు జలజ, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖేష్‌కన్నా, పులి రాము, తదితరులు ఉన్నారు.

మారుతీనగర్ (మల్లాపూర్), ఏప్రిల్ 11 : మల్లాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిరావుపూలే విగ్రహానికి బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీసీ సంఘాల మండలాధ్యక్షుడు రాజేశ్, బీసీ నాయకులు సురేందర్, మహేశ్, పట్టణాధ్యక్షుడు శివ, తదితరులు ఉన్నారు.

గొల్లపల్లి, ఏప్రిల్ 11 : మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కలిసి జరుపుకున్నారు. ఇక్కడ జడ్పీటీసీ జలందర్, వైస్ ఎంపీపీ ఆవల సత్యం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు నిషాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల సమన్వయకర్త బోయపోతు గంగాధర్, తిరుపతి, మహేశ్ ఉన్నారు.

కొడిమ్యాల, ఏప్రిల్ 11 : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జ్వోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు ఉన్నారు.

కథలాపూర్, ఏప్రిల్ 11 : మండల కేంద్రంలో పూలే చిత్రపటానికి వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్, నాయకులున్నారు.

కోరుట్ల, ఏప్రిల్ 11: పట్టణంలో సీ ప్రభాకర్ స్మారక గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, రాస భూమయ్య, నాయకులున్నారు.

మేడిపల్లి, ఏప్రిల్ 11 : మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతోపాటు మండలంలోని పోరుమల్ల, కట్లకుంట, గూండ్లపల్లి, వెంకట్రావుపేట, లింగంపేట, గోవిందారం, దేశాయిపేట గ్రామాల్లో పూలే జయంతిని నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్, బక్కూరి నరేశ్, బంగారు దీపక్, నాయకులు రఘు, సంజీవ్ ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్: బండలింగాపూర్‌లో పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

'అణగారిన వర్గాలు ఆశాజ్యోతి'

జగిత్యాల, ఏప్రిల్ 11 : అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని జగిత్యాల జడ్పీ చైర్పర్సన్ దావ వసంత కొనియాడారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు కోసం కల్వకుంట్ల కవిత చేసిన పోరాటంపై ఇప్పటి పాలకులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇక్కడ జడ్పీ సీఈవో రఘువరన్, సిబ్బంది ఉన్నారు.

జగిత్యాల : పూల మాల వేసి నివాళులర్పిస్తున్న దావ వసంత, సిబ్బంది

జగిత్యాల : పూలే జయంతిలో హరి అశోక్‌కుమార్, నాయకులు

గొల్లపల్లి : పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న పార్టీల నాయకులు

ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి
- వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి

ర్యాలపల్లిలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న డాక్టర్ మాధవి

గంగాధర, ఏప్రిల్ 11: ఎంపీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించాలని బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి అభ్యర్థించారు. గురువారం ర్యాలపల్లి, చెర్లపల్లి(ఆర్), కొండాయపల్లి గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలతో ముఖాముఖీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలోనే కరీంనగర్‌ను రూ. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశారని తెలిపారు. 3 లక్షల జనాభా కూడా లేని కరీంనగర్‌కు స్మార్ట్ సిటీని తీసుకువచ్చారని, కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్‌ను మంజూరు చేయించారని, కేంద్రంతో కొట్లాడి జాతీయ రహదారులను తీసుకువచ్చారని వివరించారు. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. వచ్చే ఎన్నికల్లో మీ అమ్యూలమైన ఓటు బీఆర్ఎస్ కారు గుర్తుకు వేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడితే ప్రతిమ ఫౌండేషన్ ద్వారా తీర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుల ఔదార్యం

- ఆపదలో ఉన్న మిత్రురాలికి రూ. 1.32లక్షల ఆర్థిక సాయం

మమత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న స్నేహితులు

చందుర్తి ,ఏప్రిల్ 11: బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళకు స్నేహితులు అండగా నిలిచారు. చికిత్స కోసం రూ. 1.32,516 ఆర్థిక సాయం చేశారు. మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన దమ్మ మమత కొన్నేళ్లుగా బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమెకు పలు దవాఖానల్లో చికిత్స చేయించినా వ్యాధి నయం కాలేదు. ఆమె దయనీయస్థితిని తెలుసుకున్న ఆమెతో చదువుకున్న 2004-2005 టెన్త్ బ్యాచ్ మిత్రులు గురువారం ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా మమత వారికి కృతజ్ఞతలు చెప్పారు.

రైతులకు నాయకుల మద్దతు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 11: పరిహారం ఇచ్చిన తర్వాతే మెడికల్ కాలేజీ పనులు చేపట్టాలని రైతులు కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. బుధవారం పనులను అడ్డుకున్న రైతులతో కాంట్రాక్టర్ దురుసుగా ప్రవర్తించాడు. గురువారం అన్నదాతకు కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యా నాయక్, చెన్నమనేని కమలాకర్, కాంగ్రెస్ నేత ఆకునూరి బాలరాజు సంఘీభావం ప్రకటించారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనుల వద్ద రైతులను కలిసి మాట్లాడారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, ఈవిషయాన్ని స్థానిక కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి, అధికారుల దృష్టికి తీసుకెళ్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.

రోడ్లపై వడ్లు ఆరబోయద్దు

ముస్తాబాద్, ఏప్రిల్ 11: రోడ్లపై వడ్లు ఆరబోసి ప్రమాదాలకు కారణం కావద్దని సిరిసిల్ల రూరల్ సీఐ సదన్‌కుమార్ రైతులకు సూచించారు. బీటీ రహదారులకు ఇరువైపులా ధాన్యం ఆరబోస్తున్నాయని ఫిర్యాదులు రావడంతో ఎస్ఐ శేఖర్‌రెడ్డితో కలిసి రహదారులకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు.

బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేత

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లచ్చపేటకు చెందిన లగడబొయిన అనిల్ ఇటీవల మొబైల్ ఫోన్‌ను పొగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఆర్ఐ అప్లికేషన్ ద్వారా మొబైల్‌ను స్వాధీనం చేసుకొని బాధితుడికి గురువారం అందించారు.